తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం
06 ఫిబ్రవరి 2026

పేజీలు : 8

గురుకుల సంక్షేమ హాస్టళ్లలో
సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి
కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్, పాఠశాల, ఇంటర్, డిగ్రీ కళాశాలలో వసతి, సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం సూర్యాపేట మండలం బాలెంల గ్రామ సమీపంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల హాస్టల్, పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్ లోని డైనింగ్ హాల్, స్టోర్ రూమ్,కిచెన్ షెడ్, లైబ్రరీ, ఈ క్లాస్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు.కిచెన్ రూమ్ లో విద్యార్థులకు వడ్డించుటకు తయారు చేసిన భోజనం, పప్పు, కూరలు, సాంబారు పరిశీలించారు.కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు.వంట సామాన్లు, కూరగాయలు వెలుతురు తగిలే విధంగా పైన టేబుల్ మీద ఉంచుకోవాలని అన్నారు.డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు.తరగతి గదులను పరిశీలించి ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు.హాస్టల్ భవనంలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపాల్ లు ఐ.నీల, అరుణ, ఉపాధ్యాయులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జనవరి 5 (జనంసాక్షి):
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 1వ, 2వ, 3వ వార్డులలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు,సన్నబియ్యం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఇంటి స్థలం లేనివారికి త్వరలో స్థలాలు, చేనేతలకు లక్ష రూపాయల రుణమాఫీ చేశామని అన్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, స్థానిక సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొంటూ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు, అభ్యర్థులు కొండమడుగు ఎల్లస్వామి, గుండ్ల నవనీత, రావుల జంగయ్య, నల్ల నాగేశ్వర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, తడక రమేష్, మర్రి నరసింహారెడ్డి, బండారు ప్రకాశ్ రెడ్డి, దారెడ్డి వేణుగోపాల్ రెడ్డి, నార్లకంటి రాంరెడ్డి, ఇటమోని మహేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి తూచా తప్పకుండా పాటించాలి

దేవరకొండ, ఫిబ్రవరి 05 (జనంసాక్షి)
మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు ఎన్నికల నియమావళి, వ్యయ నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మాస్టర్ ట్రైనర్ ఇద్దయ్య తెలిపారు. గురువారం స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేలా అందరూ సహకరించాలని సూచించారు. అందరు (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) నియమాలను పాటించాలని అన్నారు.ఎన్నికల ఖర్చు ఏ విధంగా చేయాలి, ఏం చేయాలి, ఏం చేయకూడదు, ప్రచార సమయంలో తర్వాత, పోస్టు ఎలక్షన్ అయిన తర్వాత కూడా మీ యాక్టివిటీ ఏంటిది అనేది తెలుసుకుంటామన్నారు.

మహాశివరాత్రి జాతరకు కోటి రూపాయలు మంజూరు

మేళ్ల చెరువు, జనవరి 5 (జనంసాక్షి):
హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని చారిత్రాత్మక మేళ్లచెరువు శివాలయం (శంభులింగేశ్వర స్వామి దేవస్థానం) అభివృద్ధి కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం తరపున కోటి నిధులు మంజూరు చేయించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం మరియు ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఈ నిధులతో ప్రత్యేక పనులు చేపట్టాలని పేర్కొన్నారు. శివాలయ అభివృద్ధి, భక్తులకు వసతుల కల్పన, శివరాత్రి జాతర సమయంలో వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు నిధులను వెచ్చించాలని సూచించారు.ప్రతి ఏటా శివరాత్రి సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మేళ్లచెరువు శివాలయ అభివృద్ధిని తన ప్రాధాన్యతగా తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇదిలా ఉండగా దేవాలయ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కోటి రూపాయలు మంజూరు చేయడంతో ఆలయ శంభి రెడ్డి, పాలక వర్గ సభ్యులు ఈఓ మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

మీసోదరిగా..మీబిడ్డగా..ఆదరించి గెలిపించండి
గంజి దుర్గ వెంకటేశం

చండూరు ఫిబ్రవరి 5 (జనంసాక్షి):
ప్రజల కోసం నాయకురాలిగా... కాకుండా.. సేవకురాలిగా... పనిచేస్తానని చండూరు మున్సిపాలిటీ 9వ వార్డు భారతీయ జనతా పార్టీ (బి.జె.పి) కౌన్సిలర్ అభ్యర్థి శ్రీమతి గంజి దుర్గ వెంకటేశం అన్నారు. మీ బిడ్డగా.., మీ సోదరిగా.. ఆదరించి తనను గెలిపించాలని ఆమె వార్డు ప్రజలను కోరారు. గురు వారం ఆమె ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 9 వ వార్డులో ని ప్రతి గడపను సందర్శిస్తూ.. విస్తృతంగా ప్రచారం చేపట్టారు. తనను గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ... వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలి పారు. 9వ వార్డు కౌన్సిలర్ గా గెలిస్తే పేద ప్రజల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలకు అండగా ఉంటానని ఆమె తెలిపారు.

ఎంపి ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన ముఫ్తి అంజద్ అలీ ఖాస్మి

దేవరకొండ, ఫిబ్రవరి 05(జనం సాక్షి)

దేవరకొండ పట్టణంలోని స్థానిక డిండి చౌరస్తాలోని ఈద్గా కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం ఏ ఎస్టేట్ కార్యాలయాన్ని నాడు స్థానిక ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఉపాధిలో రాణించాలని, నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగి ఉండాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. దేవరకొండ ఖాతీబ్–ఏ–ఈదేన్ బాధ్యతలు స్వీకరించినా అనంతరం ఎంఏ ఎస్టేట్ కార్యాలయాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషకరమని రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న ఎం ఏ ఎస్టేట్ నిర్వహకులు జేసీబీ బాబా మరియు అబ్రార్ ఖాసిమ్ తెలిపారు. అనంతరం ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీముద్దీన్, ఎండి జావిద్ అలీ, ఎం డి ఇలియాస్ పటేల్, యండి ఖుద్రతుల్లా, యండి ఇమ్రాన్, యండి షబ్బీర్, యండి అసిఫ్, యమ్ ఏ ముత్తఖి, యండి వాజీద్ పాషా, ఎస్ కె నవీద్, ఎస్ డి మొయిన్ పాషా, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ

దేవరకొండ, ఫిబ్రవరి 05 (జనం సాక్షి)

ప్రతి పోలింగ్ అధికారి ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ స్టేషన్‌లో క్రమశిక్షణ పాటించాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు.ఎన్నికలు ఏ విధంగా నిర్వహించాలి, ఎన్నికల సామగ్రిపై,ఎన్నికల పోలింగ్ రోజు వ్యవహరించాల్సిన విధానాలను, ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ చేపట్టే అంశాలపై శిక్షణ ఇచ్చారు. పోలింగ్ సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మరియు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని పోలింగ్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకి తీవ్ర గాయాలు

మేళ్లచెరువు (జనంసాక్షి) **మేళ్లచెరువు చెక్ పోస్ట్ వద్ద ఘటన**

మేళ్లచెరువు మండల కేంద్రంలో చెక్ పోస్ట్ వద్ద కూలీల ఆటోలో ఉన్న మహిళకి యూటర్న్ తీసుకుంటున్న బైక్ ఢీకొనడంతో మహిళకు తీవ్ర గాయాలై చికిత్స నిమిత్తం దగ్గరలోని హాస్పిటల్ కి తరలించడం జరిగింది

మేళ్లచెరువు గ్రామంలో ఎన్నడూ లేని విధంగా మహా శివరాత్రి కీ 15 రోజులు ముందుగానే భారీగా షెక్సీ లు ఏర్పాటు చేయటంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.మేళ్లచెరువు మండల కేంద్రం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం వచ్చిపోతూ ఉంటారు కూలీలు బతుకుతెరువు కోసం పత్తి మిర్చి పొలాల్లో పనిచేయడం కోసం కూలీలు నిరంతరం ఆటో లు వివిధ వాహనాల మీద ప్రయాణాలు చేస్తుండడంతో విపరీతంగా పెరిగిన రద్దీతో ఆంక్షలు నియమ నిబంధన లేకపోవడంతో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను పోలీసులు సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాల నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

అజీమున్నిసా బేగం పార్థివ దేహానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి శ్రద్ధాంజలి

హాలియా, ఫిబ్రవరి 5 జనంసాక్షి:

నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం మారేపల్లి గ్రామానికి చెందిన అజీమున్నిసా బేగం బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె హైకోర్టు సీనియర్ న్యాయవాదులు ఎం.ఏ. ముఖీద్, అంజాద్ ఖాన్‌ల మాతృమూర్తి కాగా విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎం.సి. కోటిరెడ్డి గురువారం మారేపల్లి గ్రామంలో ఆమె నివాసానికి చేరుకుని పార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఎమ్మెల్సీతో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, గౌరారం మాజీ సర్పంచ్ రవీందర్రావు, న్యాయవాది అబ్దుల్ హలీం, నిమ్మల వేణుగోపాల్ రెడ్డి, అంజాద్ ఖాన్, గుంటుక మధు, దుబ్బ శివాజీ, యాదయ్య, బరపాటి కర్ణాకర్, భీమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం.. గత సర్కారు కమిషన్లకే పరిమితం

చండూరు ప్రచారంలో బీఆర్ఎస్‌పై మండిపడ్డ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

చండూరు ఫిబ్రవరి 5 (జనంసాక్షి)

పట్టణాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు. చండూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన 4, 5 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ... కాంగ్రెస్, సీపీఐ కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.గత ప్రభుత్వం కేవలం కమిషన్లకే ప్రాధాన్యత ఇచ్చిందని, ప్రజా అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ ఉమ్మడి అభ్యర్థులైన కోడి శ్రీనివాస్, సుగుణ, ధనలక్ష్మిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, పట్టణ ప్రగతికి కూటమి అభ్యర్థులను ఆదరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

అన్నదమ్ముల రాజకీయ యుద్ధం

5వ వార్డులో నువ్వా నేనా

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):

పోచంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో 5వ వార్డు ఇప్పుడు రాజకీయ హాటాసిట్గా మారింది. బీసీ జనరల్ రిజర్వు కావడంతో ఇక్కడ పోటీ సాధారణంగా లేకుండా అన్నదమ్ముల మధ్య ప్రత్యక్ష రాజకీయ సమరంగా మారింది. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు వేర్వేరు పార్టీల జెండాల కింద బరిలో దిగడంతో వార్డు మొత్తం చర్చల కేంద్రంగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ తరఫున బాత్క శంకర్, బిఆర్ఎస్ పార్టీ తరఫున బాత్క లింగస్వామి బరిలో ఉండటంతో ఈ ఎన్నికకు ప్రత్యేకమైన ఉత్కంఠ నెలకొంది. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున గెలుపొందిన బాత్క లింగస్వామి వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి, వార్డులో తనకంటూ బలమైన వర్గాన్ని ఏర్పరుచుకున్నారు. మరోవైపు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన బాత్క శంకర్, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అధిష్ఠానం దృష్టిని ఆకర్షించడంతో కాంగ్రెస్ పార్టీ ఆయనకే టికెట్ కేటాయించింది. ఇదే వార్డులో బీజేపీ అభ్యర్థి కూడా బరిలో ఉండటంతో పోటీ త్రిముఖంగా మారింది. అయితే ప్రధానంగా అన్నదమ్ముల మధ్య పోటీ ఉండటంతో ప్రచారం మాత్రం నువ్వా నేనా అన్నట్టుగా రాజకీయ యుద్ధంగా మారినట్లు కనిపిస్తోంది. ఇంటింటి ప్రచారం నుంచి గల్లీ గల్లీ చర్చల వరకు ఎవరు పైచేయి సాధిస్తారనే అంశంపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. ఈ నెల 11న పోలింగ్ జరగనుండగా, 13న ఫలితాలు వెలువడనున్నాయి. అప్పటివరకు 5వ వార్డు రాజకీయంగా మరింత వేడెక్కనుందని, ఈ అన్నదమ్ముల పోరు ఎవరి భవిష్యత్తుకు మలుపు తిప్పుతుందో వేచి చూడాల్సిందే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కష్టాలను జయించి పీహెచ్డి, డిఆర్డీఓలో అసిస్టెంట్ సైంటిస్ట్ గా నేనావత్ ప్రశాంత్

దేవరకొండ, ఫిబ్రవరి 05 (జనం సాక్షి): దేవరకొండ మండలం అచ్చమ్మకుంట కుంట గ్రామ పంచాయతీ కి చెందిన నేనావత్ ప్రశాంత్ పాండిచెర్రీ యూనివర్సిటీ నుండి గణితశాస్త్రం లో పీహెచ్డీ పట్టా (2648పి హెచ్ హెచ్ 38) పొందారు. గణితశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ డా. చంద్రశేఖర్ రావు, వినోద్ మల్హోత్రా పర్యవేక్షణలో పూర్తి చేశారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి, అనేక కష్టాలను ఎదుర్కొని ఈ విజయం సాధించినట్లు ఆయన తెలిపారు.ఎన్ని కష్టాలు వచ్చిన చదువును మాత్రం విడలేదని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు.ప్రశాంత్ డిఆర్డీఓ అవాడి, తమిళనాడు లో అసిస్టెంట్ సైంటిస్ట్ గా ఎంపికయ్యారు.తన విజయానికి సహకరించిన గురువులకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

చండూరులో ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమం

చండూరు ఫిబ్రవరి 5 (జనంసాక్షి)

పట్టణ స్థానిక సంస్థల 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా, ప్రిసైడింగ్ అధికారులు మరియు సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. చండూరు ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణా తరగతులలో చండూరు ఆర్డీవో పాల్గొన్నారు. ఎన్నికల విధులను ఎలా నిర్వర్తించాలనే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ కమిషనర్, ఎన్నికల శిక్షకులు, మరియు జోనల్ అధికారులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట (జనంసాక్షి):
డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించే జాబ్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా తమ సర్టిఫికెట్లతో పాటు బయోడేటాను తీసుకొని రావాలని సూచించారు.మరిన్ని వివరాలకు ప్లేస్మెంట్ ఆఫీసర్ అశోక్ కుమార్ సెల్ నెంబర్ 9966627969ను సంప్రదించాలని తెలిపారు.

జిట్ట బాలకృష్ణ రెడ్డి స్మారక క్రీడోత్సవాలు

భువనగిరి, ఫిబ్రవరి 5(జనంసాక్షి)
యువతలో దాగి ఉన్న క్రీడ ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించాలని ఉద్దేశంతో నేటి తరానికి ప్రోత్సాహం అందించాలని లక్ష్యంతో జిట్ట బాలకృష్ణారెడ్డి స్మారక రాష్ట్రస్థాయి గ్రామీణ క్రీడలను కబడ్డీ/వాలీబాల్/బ్యాడ్మింటన్ క్రీడలను హనుమాపురం గ్రామం, భువనగిరి మండలం, యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది . ఈ టోర్నమెంట్లో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ యొక్క టీం లను ఈనెల 13-02-2026 రోజు వరకు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ అని, 14-02-2026 తేదీ రోజున డ్రా తీయడం జరుగుతుందని,15-02-2026 రోజున క్రీడలు ప్రారంభించబడతాయని తెలియజేశారు, కబడ్డీ మొదటి బహుమతి 8000 రెండవ బహుమతి 4000, కబాడీ బాలికలు మొదటి బహుమతి 7000 రెండవ బహుమతి 4000, వాలీబాల్ మొదటి బహుమతి 7000, రెండో బహుమతి 4000, బ్యాట్మింటన్ జోడి మొదటి బహుమతి 3000 రెండో బహుమతి 2000 ప్రైజ్ మనీ తోపాటు గెలుపొందిన టీం లకు జ్ఞాపికల బహుకరణ కూడా ఉంటుందని తెలియజేశారు. ఈ క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఈ క్రింది మొబైల్ నెంబర్లలో సంప్రదించగలరు. 9505892496, 9849246774.

గ్రామీణ పేదలకు ఉచిత కంటి వైద్యం అందించడం అభినందనీయం : ఎంపీడీవో ఆవుల రాములు

మునిపంపులలో దేవిరెడ్డి రాంరెడ్డి జ్ఞాపకార్థం కంటి ఆపరేషన్ చేసుకున్న వారికి కంటి అద్దాల పంపిణి

రామన్నపేట, ఫిబ్రవరి 5 (జనంసాక్షి):
గ్రామీణ పేదలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించి కంటి అద్దాలు ఇవ్వడం అభినందనీయమని మండల అభివృద్ధి అధికారి ఆవుల రాములు అన్నారు. మండలంలోని మునిపంపుల మాజీ సర్పంచ్ దేవీ రెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దేవి రెడ్డి వీరేందర్ రెడ్డి సహకారంతో గత 60 రోజుల క్రితం ఉచిత కంటి పరీక్షలు చేసి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలుపునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రాములు హాజరై మాట్లాడుతూ... సమస్య ఉండి కంటి వైద్యం చేయించుకోలేని పేదలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్ చేయించి కంటి అద్దాల పంపిణీ చేయడం అభినందనీయమని, మానవసేవయే మాధవసేవ అన్నట్లుగా 2000 మందికి కంటి పరీక్షలు ఉపయోగపడడం మంచి పరిణామం అన్నారు. చాలామంది గ్రామీణ పేదలు కంటిచూపుతో ఇబ్బంది పడుతున్నారని అవగాహన లోపంతో కనీసం వైద్య పరీక్షలు కూడా చేసుకోవడం లేదన్నారు. గత కాలం నుండి దేవిరెడ్డి కుటుంబ సభ్యులు గ్రామానికి వెన్నుదన్నుగా ఉండడం వారి సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవిరెడ్డి సావిత్రమ్మ, ఎంపీఓ రఫుల్ అలీ, సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య, పంచాయతి కార్యదర్శి రచ్చ వేణు, అఖిల పక్ష నాయకులు తాళ్లపల్లి జితేందర్, ఉయ్యాల నర్సింహా,, గాదె కృష్ణ, ఎండి నజీర్, పులిపలుపుల నాగార్జున, గ్రామపంచాయతి సిబ్బంది బూడిద మారయ్య, ముత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

అన్నారంలో సంఘ బంధం నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన సర్పంచ్, కుంచాల శ్రీనివాస్ రెడ్డి

తుంగతుర్తి జనవరి 5 (జనంసాక్షి)
మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘ బంధం నూతన భవన నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలను (ఎస్ హెచ్ జి)బలోపేతం చేసేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన పది లక్షల రూపాయల తో నిర్మించనున్న సంఘం నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.గ్రామంలో గ్రామ సమైఖ్యలు ,మండల సమాఖ్యల సమావేశాలు, కార్యకలాపాల కోసం ఈ భవనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరిత, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు సుకన్య, లావణ్య, జానకమ్మ,మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిత్తలూరి సోమశేఖర్, యాదగిరి, దేవదాసు, పోతరాజు, రాయుడు,నరేష్ భద్రయ్య, మహేష్, పంచాయతీరాజ్ డి ఈ లింగా నాయక్ ,ఏ ఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

సూర్యాపేట (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో గురువారం ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య సమక్షంలో సూర్యాపేట మున్సిపాలిటీ 31వ వార్డు నాయకులు కనుకు ప్రవీణ్,కమటం వెంకట్ రెడ్డి, అలీ, రవితేజ, నర్సీ,లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దిలీప్ రెడ్డి విజయానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ నాయుడు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్, కాంగ్రెస్ నాయకులు వెన్న శ్రీనివాస్ రెడ్డి, తాడూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

మండల ఆర్య వైశ్య సంఘం డిమాండ్

తుంగతుర్తి ఫిబ్రవరి 5 (జనంసాక్షి)
సిద్దిపేట జిల్లా రాయప్రోలు మండలం రాంసాగర్ లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొంతమంది దుండగులు ధ్వంసం చేయడాన్ని ఖండిస్తూ గురువారం తుంగతుర్తి మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నల్ల భ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు, ఈ మేరకు జిల్లా వైశ్య సంఘం ఉపాధ్యక్షులు. మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ఇప్పటికే చాలాసార్లు ఈ రాష్ట్రం లో గాంధీ విగ్రహాలను ధ్వంసం చేయడం జరిగిందని ఎక్కడ కూడా నిందితులపై పోలీస్ చెర్యలు తీసుకున్న దాఖలాలు లేవని అన్నారు, అందుకే తరుచు కొంతమంది పని కట్టుకొని ఇలాంటి దుశ్చర్యలకు పాలు పడుతున్నారని అన్నారు, ప్రభుత్వం ఇప్పటికైనా గాంధీవిగ్రహాన్నికాని ఇంకే జాతీయ నాయకుల విగ్రహాలను ధ్వంసం చేసేవారినైనా కఠినంగా శిక్షించాలని అన్నారు.. ప్రభుత్వం వెంటనే పోలీసులకు ఆదేశాలిచ్చి మరోసారి జరుగకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓరుగంటి శ్రీనివాస్. సుభాష్ గోపారపు సత్యనారాయణ మాశెట్టి వెంకన్న. గుండా శ్రీనివాస్. పాలారపు సంతోష్. తల్లాడ కేదారి. బిక్షం. శ్రీహరి. నారాయణ. శ్రీనివాస్.బుద్ధా వీరయ్య. తల్లాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం

నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హలియా జనం సాక్షి ఫిబ్రవరి 5
మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం నాడు ఆల్య మున్సిపాలిటీలో ఒకటి రెండు వార్డుల్లో గడపగడపకు పర్యటించి కేసీఆర్లో చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్కటే వాగ్దానం అమలు చేయలేదని త్రీ వంగ విమర్శించారు 4000 రూపాయలు పెన్షన్ మహిళలకు 2500 కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటింటా శుభ్రం మన ఇంట పరిశుభ్రం సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్

నూతనకల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి)
మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఇంటింటా శుభ్రం మన ఇంట పరిశుభ్రం అని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ గురువారం గ్రామంలో పర్యటిస్తూ మురికి కాలువల లో పేరుకుపోయిన చెత్తను మట్టిని స్వయంగా ఆయనే తీస్తూ గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు ప్రతి ఒక్కరూ వారి వారి ఇంటి ముందు మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్తను మట్టిని తీసుకోవాలని మన గ్రామాన్ని మనమే స్వచ్ఛ గ్రామంగా పరిశుభ్రంగా ఉంచుకోని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాగి చలమయ్య, కారోబార్ శంబయ్య, అనిల్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చండూర్ మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు

ిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

చండూరు ఫిబ్రవరి 5 (జనంసాక్షి)
చండూర్ మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చండూరులోని 10 వార్డులలో ఉన్న సిపిఎం సానుభూతిపరులు, ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి వారిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు, మహిళలకు, కార్మికులకు, కూలీలకు ఇస్తానన్న వాగ్దానాన్ని అమలు జరపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా యాప్ ను విరమించుకోవాలని, ఈ యాప్ ఆన్లైన్ సిస్టం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చండూరు మున్సిపాలిటీలోని పెండింగ్లో ఉన్న సీసీ రోడ్లు, మురికి కాలువలు, దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, రవి, లింగస్వామి, అంజయ్యతదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం

వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

వైరా ఫిబ్రవరి5 న (జనంసాక్షి)
వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు..ఈ సందర్భంగా వారు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు..ఈ ఎన్నికల్లో చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిలుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.. అధికార పార్టీకి అండగా నిలవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు..

చండూరు మున్సిపాలిటీలో అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది

నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత

చండూరు ఫిబ్రవరి 5 (జనంసాక్షి)
ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో చండూరు పట్టణంలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత అన్నారు. గురువారం ఆయన చండూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పక్షాన ఉన్నారు .చండూరు అభివృద్ధి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తోనే సాధ్యమని ఇప్పటికే చండూరు మున్సిపాలిటీలో డబుల్ రోడ్డు నిర్మాణం, వీధిలైట్లు,డ్రైనేజీ మొత్తం 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయి.మరో 15 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నయి.పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ చేసిందేమి లేదు, అభివృద్ధి శూన్యం.బీసీ, ఎస్టీ,ఎస్సీ మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంది.సంక్షేమ పథకాలు సన్న బియ్యం,ఉచిత కరెంట్,ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందుతున్నాయి .బిఆర్ఎస్,బిజెపికి ఓటు వేస్తే ఇక్కడ అభివృద్ధి ఆగిపోతుందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మిరపతోటలలో రైతు అవగాహన క్షేత్ర ప్రదర్శన

మౌనిక ఎంటర్ప్రైజెస్ ఖమ్మం తుల్లూరి హరికృష్ణ

కామేపల్లి,ఫిబ్రవరి 5 (జనంసాక్షి):
యూనిసెం అగ్రిటెక్ లిమిటెడ్ వారి యుఎస్ ఎం వైశాలి మిరప విత్తనం తోనే అధిక దిగుబడినిస్తుందనిమౌనిక ఎంటర్ప్రైజెస్ ఖమ్మంం తుల్లూర్. హరికృష్ణ అన్నారు.కామేపల్లి మండలం బండిపాడు గ్రామంలో రైతు ముత్తె బోయిన నాగరాజు పండించినటువంటి మిరప రకము అయినా యూనిసెం అగ్రిటెక్ లిమిటెడ్ వారి యుఎస్ఎం వైశాలి పై రైతు పంట ప్రదర్శన క్షేత్రం అవగాహన కంపెనీ ప్రతినిధులు నిర్వహించారు. మిరప పంటను చుట్టుప్రక్కల గ్రామాల నుండి రైతులు చూడడానికి సుమారుమూడు వందల మంది రైతులు ఐదుగురు డీలర్లు క్షేత్ర ప్రదర్శన చేసి హర్షం వ్యక్తం చేశారు.చూసిన ప్రతి రైతు ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులలో యుఎస్ ఎం వైశాలి విత్తనం కాపు,మంచి రంగుతో అధిక గింజ శాతం కలిగి ఉన్న విత్తనాన్ని ఎప్పుడు చూడలేదని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రాంబాబు అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం..

మణుగూరు, ఫిబ్రవరి 05 (జనంసాక్షి):
బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం.. తల్లి తండ్రులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల పిల్లల జీవితాలు అందాకారం చేస్తున్నారని మణుగూరు మండల తహసీల్దార్ అద్దంకి నరేష్ అన్నారు. గురువారం బాల్య వివాహాల ప్రచార రథం ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నా రథంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో పురాతన కాలం నుంచి బాల్యవివాహాలు చేస్తున్నారు ఆనాడు తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకపోవడం కుటుంబ వ్యవస్థ నిరక్షరాస్యత వల్ల ఎక్కువగా జరిగాయి ఈనాడు ఎక్కువ శాతం విద్యావంతులు కావడం వల్ల బాల్యవివాహాలను నివారించవచ్చు కానీ కొన్ని ప్రాంతాలలో ఇంకా ఇవి జరుగుతూనే ఉన్నాయి. కారణం పేదరికం, నిరుద్యోగం, మూఢనమ్మకాలు సామాజిక నిబంధనలు, మతపరమైన సమస్యలతో కుటుంబ వ్యవస్థ బాగా లేకపోవడం వల్ల ఇలాంటి వాటికి సిద్ధపడి తెలిసి తెలియక బాల్యవివాహాలు చేస్తున్నారు. వీటిని గ్రామస్థాయిలో అంగన్వాడీలు పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా నిషేధించాలని అన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం:
భారతదేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాలు లోపు అమ్మాయిలకు 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు జరిగే వివాహాలను ఆపాల్సిన బాధ్యత అందరిపై ఉంది. చట్టబద్ధమైన వయసు ఉన్న పిల్లల మధ్య జరిగే ఏదైనా వివాహం చెల్లదని ఈ చట్టం ప్రకటిస్తుంది మైనర్ల మధ్య వివాహాలను చేయడం పెద్దలతో మైనర్ల కు వివాహం చేయటం చట్టరీత్యా నేరం తల్లిదండ్రులు మైనర్లకు వివాహాలు చేయడం నేరంగా పరిగణించబడుతుంది. బాల్యవివాహాలు చేసుకున్న ప్రోత్సహించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష రూ .లక్ష జరిమాన విధించబడుతుంది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి నరేష్ డి టి రామారావు, ఆర్ఐ గోపి, సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు విద్యార్థిపై దాడి

మర్రిగూడ, ఫిబ్రవరి 5(జనంసాక్షి)
మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థిపై ప్రధానోపాధ్యాయులు తీవ్రంగా దాడిచేశారు. మహిళా ఉపాధ్యాయులను మేడం కాకుండా, టీచర్ అని పిలిచినందుకు ఆగ్రహంతో ఊగిపోయిన సదరు హెడ్మాస్టర్, విద్యార్థి తలను చెట్టుకు వేసి కొట్టిన ఘటన తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది. బుధవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో డ్రిల్ పీరియడ్ కావడంతో విద్యార్థుల గ్రౌండ్లో ఆడుకుంటున్నారు.హడావిడిగా విద్యార్థుల వద్దకు వచ్చి హెడ్మాస్టర్ టీచర్ ని పిలిచి మధ్యాహ్నం అటెండెన్స్ ఇప్పటివరకు ఎందుకు తీసుకోలేదు వెంటనే తీసుకోని లని కోరాడు. టీచర్ గ్రౌండ్ లోనే అటెండెన్స్ తీసుకుంటుండగా ఆ విద్యార్థి టీచర్ అని పిలవడంతో ఆగ్రహంతో ఊగిపోయిన హెడ్మాస్టర్

మహిళా ఉపాధ్యాయులను టీచర్ అని పిలిచినందుకు దాడి
మేడం అని పిలవాలని హుక్కుం
పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసిన విద్యార్థి

మేడమ్ అని పిలవాలని ఆ విద్యార్థిని అక్కడ ఉన్న చెట్టుకేసి బాదడం జరిగింది. దాంతో ఆగకుండా విద్యార్థి గొంతు నొక్కి మేడమ్ అని పిలవాలని పదేపదే ఆ విద్యార్థిని చితకబాదాడు. ఆ విద్యార్థి తల వెనుక భాగం బలంగా చెట్టుకు తాగడంతో ఆ విద్యార్థి తీవ్ర అస్వస్థకు గురయ్యాడు రాత్రి మొత్తం వాంతులు చేసుకున్నాడు. ఉదయం ధైర్యం కూడగట్టుకొని పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి తమ గోడును పోలీసులకు వివరించాడు.అసలే నిరుపేద విద్యార్థి తండ్రి చనిపోయాడు. గ్రామ భారతి హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నాడు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని మండల ప్రజలు అధికారులు కోరుకుంటున్నారు.

అభ్యర్థులకు ఎన్నికల రిజిస్టర్ల తనిఖీ, ఖర్చులపై పర్యవేక్షణపై ప్రత్యేక సమావేశం

కల్లూరు ఫిబ్రవరి 05(జనం సాక్షి)

కల్లూరు పురపాలక సంఘం రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుకు సంబంధించి రిజిస్టర్ల నిర్వహణ, రిజిస్టర్లు తనిఖీ, పర్యవేక్షణ తదితర అంశాలపై స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ ఎం. రామ దుర్గారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపాలిటీ అధికారులు, ఎన్నికల సిబ్బంది, పోటీ చేసేఅభ్యర్థులకు పలు అంశాల పై అవగాహన కల్పించారు. ఎన్నికల రిజిస్టర్లలో ఉన్న పొరపాట్లు సరిచేసుకోవడం, ఓ టరు జాబితాలు ఖచ్చితంగా తనిఖీ చేయడం, ఎన్నికల వ్యయం నిర్వహణ, పరిమితులు దాట కుండా పర్యవేక్షించడం మొదలైన కీలక అంశాలపై వివరణాత్మకంగా సూచనలు ఇవ్వడం జరిగింది.. అభ్యర్థులు తమ రిజిస్టర్లను స్థానికంగా తనిఖీ చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే మున్సి పాలిటీ కార్యాలయంలో వెంటనే సంప్రదించాలని సూచించారు. ఎన్నికల ఖర్చులపై రోజువారీ రిపోర్టులు సమర్పించాలని కోరారు., ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ చలపతి, ఎస్సై డి. హరిత, ఎలక్షన్ ఆడిటర్ సుభాష్, మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి అవతరించిన రోజున అన్న ప్రసాద వితరణ..

మణుగూరు ఫిబ్రవరి 05 (జనంసాక్షి):

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన హరిహారసుతుడు అయ్యప్పస్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం పర్వదినం సందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రతి నెల వివిధ పీఠాల్లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో గల శ్రీ వైకుంఠ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం ఆవరణలో అయ్యప్ప స్వామి పీఠం ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ..ముందుగా అర్చకులు గణపతి మంత్రోచ్చరణతో అయ్యప్ప స్వామి వారి విగ్రహానికి ప్రతిష్టించి పుష్పాలతో అభిషేకం చేసి పూల మాలలు వేసి కన్నుల పండువగా అలంకార ప్రియుడిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. తయారు చేసిన రుచికరమైన వంటకాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ.. మణుగూరు మండలంలోని అయ్యప్పస్వామి పీఠం గురుస్వాముల సంకల్ప బలం సహకారంతో ప్రతి నెలలో వచ్చే అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం రోజున వివిధ పీఠాల్లో, వృథాశ్రమాల్లో మహా అన్నదానం చేయడం జరుగుతుందని గురుస్వాములు తెలిపారు. అలాగే అశ్వాపురం మండలంలోని అరిఫా అండ్ రోష్ని వృథాశ్రమంలో 30 మంది వృద్ధులకు రుచికరమైన వంటకాలతో అన్నదానం చేశారు. అయ్యప్ప మాల ధరించినప్పుడు వారికి ఎదురైన అనుభవాలు, తెలియకుండా అయ్యప్ప స్వామి రూపంలో జరిగిన మహిమలు, స్వామి వారి తత్వమును గురుస్వాములు బోధించారు. అయ్యప్పస్వామి వారి మహా ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి యాకయ్య, రమేష్,నాయుడు,కృష్ణ, స్వాములు తదితరులు పాల్గొన్నారు..

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు

సూర్యాపేట (జనంసాక్షి):

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని పలు వార్డులలో గురువారం మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. అదే విధంగా ఆయా వార్డులలో పార్టీ కార్యాల యాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన వారికి బీజేపీ టికెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఆయా వార్డు ప్రజలు వారికి మద్దతు ఇవ్వాలని కోరారు.దేశం కోసం, ధర్మం కోసం పని చేసే బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు.కేంద్రంలోని ప్రధాని మోడీ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.గతంలో జుట్టుకొండ సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు సూర్యాపేటలో అద్భుతమైన అభివృద్ధి జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ , కర్నాటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

భార్యకు మరో వ్యక్తితో అక్రమ సంబంధం: భర్త ఆత్మహత్యాయత్నం

మద్రిగూడ, ఫిబ్రవరి 5 (జనంసాక్షి)

ప్రభుత్వ ఉపాధ్యాయుడుతో భార్య అక్రమ సంబంధం.. భర్త ఆత్మహత్యాయత్నం.... కొన ఊపిరితో ఆసుపత్రిలో చేరిక. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంమద్రిగూడ మండలంలోని, వెంకెపల్లి గ్రామానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. స్వంత గ్రామమైన వెంకెపల్లికి చెందిన ఒక మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 2న రాత్రి సమయంలో భర్త బంధువుల ఇంటికి వెళ్లిన సమయంలో ఉపాధ్యాయుడు ఇంట్లోకి ప్రవేశించాడు. భర్తకు అనుమానం వచ్చి తిరిగిఇంటికి రావడంతో ఇంట్లో ఇద్దరు పట్టుబడ్డారు. రాత్రి భార్య భర్తల మధ్య గొడవలు జరగడంతో గ్రామం అంతా ఈ విషయం ప్రచారం జరిగింది.మనస్థాపానికి గురైన భర్త ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు . స్థానికులు హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. విద్యార్థులకు క్రమశిక్షణ,విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఆదర్శంగా ఉండవలసిన ఉపాధ్యాయులు ఇలాంటి దారుణానికి ఒడిగట్టడం ఏమిటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

వైరా మున్సిపాలిటీలో కదం తొక్కిన గులాబీ దళం

వైరా, జనవరి 05 (జనంసాక్షి)

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షో కు భారీ స్పందన లభించింది. అధిక సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రోడ్ షో ను విజయవంతం చేసారు. ఈ సందర్భంగా ముందుగా వైరా ఎస్టీ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి కట్టా స్వరూప రాణి, బీఆర్ఎస్ మూడవ వార్డ్ అభ్యర్థి కారుకొండ బోసు, తొమ్మిదవ వార్డ్ సీపీఎం అభ్యర్థి గుడిమెట్ల రజితలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయా వార్డుల్లో బీఆర్ఎస్, సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ "కాంగ్రెస్ బాకీ కార్డు"లను ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి బానోత్ చంద్రావతి, సీపీఎం పార్టీ

నామ,పువ్వాడ,తాత మధు రోడ్ షో కు భారీ స్పందన

డివిజన్ సెక్రటరీ వీరభద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నియోజకవర్గ నాయకురాలు బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, వైరా రూరల్, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, సురేష్, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, వనమా వీశ్వేశ్వరరావు, బీఆర్ఎస్ ఖమ్మం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, బీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, ముత్యాల వెంకట అప్పారావు, షేక్ లాల్ మొహమ్మద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి, నాయకులు ఎదునూరి శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు, వైరా పట్టణ, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు గొల్లపూడి హరికృష్ణ, మోరంపూడి సాయి, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, సద్దాం, విజయ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు పరిశీలించిన స్థానిక సంస్థల అదనప కలెక్టర్ డాక్టర్ శ్రీజ

కల్లూరు, ఫిబ్రవరి 05(జనం సాక్షి)
మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కల్లూరు పురపాలక సంఘంలో నిర్వహిస్తున్న ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ఏర్పాట్లను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించి, మౌలిక సదుపాయాలు , సిబ్బంది ఏర్పాట్లపై అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీజ మాట్లాడుతూ , ఎన్నికల ప్రక్రియ మెరుగుపడటానికి అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం

చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో బ్యాలెట్ బాక్సుల భద్రత, కౌంటింగ్ హాల్‌లో అవసరమైన సదుపాయాలు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ స్టేషన్లకు సామగ్రి విభజన వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం రామ దుర్గారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చలపతి, ఎమ్మార్వో పులి సాంబ శివుడు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

చామలేడులో వైభవంగా రుద్రాభిషేకం

శివ స్వాములకు బిక్ష, గురువులకు ఘన సన్మానం

గుర్రంపోడు, ఫిబ్రవరి 05 జనంసాక్షి :
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని చామలేడు గ్రామం గురువారం శివనామస్మరణతో మారుమోగింది. స్థానిక శ్రీ ఉమా మహేశ్వర స్వామి సన్నిధిలో శివ స్వాముల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. లోక కల్యాణార్థం స్వామివారికి వేద మంత్రోచ్చారణల మధ్య రుద్రాభిషేకం జరిపించారు. పంచామృతాలతో నిర్వహించిన ఈ పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల నుండి విచ్చేసిన శివ స్వాములకు భక్తుల సహకారంతో బిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. మాల ధారణలో ఉన్న స్వాములందరికీ పవిత్ర వాతావరణంలో భోజన సదుపాయం కల్పించారు.కార్యక్రమంలో భాగంగా చామలేడు శివ స్వాములకు మార్గదర్శకులు, ఆధ్యాత్మిక గురువులైన అనేపర్తి శివాజీ పంతులు గారిని శివ స్వాములందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక మార్గంలో తమను నడిపిస్తున్న గురువుగారి సేవలను కొనియాడుతూ, ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చాటుకున్నారు. భక్తిరస పూరితమైన ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల గ్రామస్థులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

భాషపంగు కృష్ణ అకాల మరణం పార్టీకి తీరని లోటు

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు చెన్నారెడ్డి వివేక్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి

నూతనకల్ ఫిబ్రవరి 5(జనంసాక్షి)
మండల పరిధిలోని పెదనేమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాషిపంగు క్రిష్ణ ఆకస్మిక మరణిం కాంగ్రెస్ పార్టీకి గ్రామానికి తీరని లోటు అని రాష్ట్ర నాయకుడు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు కృష్ణ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గుగులోతు కృష్ణా నాయక్, అనంతుల శ్రీనివాస్ గౌడ్, జటంగి నాగలక్ష్మి-గణేష్ యాదవ్, దిపా-శంకర్ నాయక్, పాండవులు లింగయ్య మండల కాంగ్రెస్ నాయకులు కాసోజు మథనా చారి, బద్రి, పాల్వాయి నాగరాజు, బొల్క సైదులు యాదవ్, వీరబొయిన వెంకన్న తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పండితాపురం పశువుల సంతలో వృద్ధుడి మృతదేహం

కామేపల్లి,ఫిబ్రవరి 5 (జనంసాక్షి):

కామేపల్లి మండల పరిధిలోని పండితాపురం పశువుల సంతలో ఓ వృద్ధుడి (60) మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతుడు రఘునాథపాలెం మండలం పెద్ద ఈర్లపూడి తాటాకుల తండాకు చెందిన వ్యక్తిగా పోలీసులు భావిస్తున్నారు. అధికంగా మద్యం సేవించడం వల్లే ఆయన మృతి చెంది ఉండవచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు.

గంజాయి పట్టివేత..

○ కార్ లో తరలిస్తున్న 15.070 కేజీల ఎండు గంజాయి స్వాధీనం..

భద్రాచలం ఫిబ్రవరి 05 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం ఆర్టిఏ కార్యాలయం వద్ద ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలలో గంజాయి పట్టుబడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సిహెచ్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సీఐ సిహెచ్ శ్రీనివాస్ వారి సిబ్బంది ఆర్టిఏ కార్యాలయం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక కారు ను ఆపి తనిఖీ చేయగా దానిలో 15. 070 కేజీల గంజాయి పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన ఇద్దరు రంగారెడ్డి జిల్లా జీడిమెట్లకు చెందిన రఘు విష్ణోయి, రాజస్థాన్ రాష్ట్రం జోధ్ పూర్ కు చెందిన శేఖర్ రామ్ లను విచారించగా ఒరిస్సా రాష్ట్రం మల్కాన్గిరి నుండి హైదరాబాదుకు గంజాయిని తరలిస్తు పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన 15.070 కేజీల ఎండు గంజాయి విలువ 10,73,500 రూపాయలు ఉన్నట్లు తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం ఇద్దరు నిందితులతో పాటు గంజాయిని, ఒక కారు టీజీ 08 హెచ్ క్యూ 9088 నంబర్ గల కారును, రెండు సెల్ ఫోన్ లను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, హరీశ్, విజయ్, వీరబాబు, ఉపేందర్ లు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ , ఈ ఎస్.కె తిరుపతి లు గంజాయిని పట్టుకున్న సిబ్బందిని అభినందించారు. గంజాయి కి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించాలని కోరుతూ... సమాచారం అందించిన వారి వివరాలు గోప్యం గా ఉంచబడతాయని సీఐ తెలిపారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

నూతనకల్ ఫిబ్రవరి 5 (జనంసాక్షి)

మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో గురువారం కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి13 వరకు ఉంటుంది సిహెచ్ఓ లావుడ్యా చరణ్ నాయక్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం, చెవులపై ,వీపుపై ,ఎదపై నొప్పిలేని బొడిపెలు, అరచేతులు అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం, చేతి వేళ్ళు కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తల కు, ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎండిటి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు. గ్రామంలో ఎక్కడైన వాటర్ పైప్ లీకేజీలు ఉన్న వెంటనే మరమ్మత్తు చేసుకోవాలి ఓవర్ హెడ్ ట్యాంక్ ను వారానికి ఒక సారి క్లోరినేషన్ చేయాలి,లాగ్ బుక్ రికార్డు రాయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజపెల్లి నర్సమ్మ, ఉప సర్పంచ్ సామ సురేందర్ రెడ్డి, వార్డు నెంబర్లు, పంచాయతీ కార్యదర్శి నెల్లుట్ల గంగరాజు,సరస్వతి, సీతారామ్ రెడ్డి, రజినీ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సరగడ రాజ్యలక్ష్మి అమర్ ని గెలిపించాలి : కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి, ఫిబ్రవరి 5(జనం సాక్షి)
భువనగిరి పట్టణం లో ని స్థానిక 34 వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరగడ రాజ్యలక్ష్మి అమర్ ని గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించి అనంతరం రోడ్ షో లో పాల్గొని కిసాన్ నగర్ కార్నర్ మీటింగ్లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల తో పాటు నిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్న రాజ్యలక్ష్మి అమర్ ను భారీ మెజారిటీతో గెలిపియాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు,సత్యనారాయణ,మాజీ మార్కెట్ చైర్మన్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.